JAYABHERIDAILY.COM

ప్రభాత

# జయభేరి

తెలుగు దినపత్రిక

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

మేడ్చల్ - మల్కాజిగిరి | ఆదివారం 12-10-2025

Medchal - Malkajgiri | Sunday 12-10-2025

jayabherinews

సంపుటి : 02 | సంచిక : 136 | పేజీలు : 8 | వెల : 5

Vol. 02 | Issue 136 | Pages : 8 | ₹ : 5

విలేకర్లు కావలెను

మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...

9391 544 889
call me

jayabheripaper@gmail.com



## రైతులకు దేశాభివృద్ధిలో ప్రధాన పాత్ర

- రైతుల కోసం ఖర్చు చేయడంలో వెనకాడేది లేదు
- ధనధాన్య కృషి యోచన పథకాన్ని మోడీ ప్రారంభించిన ప్రధానినరేంద్ర మోడీ



**న్యూ ఢిల్లీ అక్టోబర్ 11:**
రైతుల కోసం ఖర్చు చేయడంలో వెనకాడేది లేదని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. వ్యవసాయం, రైతులకు దేశాభివృద్ధిలో ప్రధాన పాత్ర ఉందని అన్నారు. ధనధాన్య కృషి యోచన పథకాన్ని మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో

...మిగతాది 2 లో

## టీ స్క్వేర్ ఐకానిక్ బిల్డింగ్ గా ఉండాలి




హైదరాబాద్ నగరంలో ఐటీ కంపెనీలకు కేంద్రమైన రాయదుర్గం ప్రాంతంలో అత్యంత ఆకర్షణీయంగా టీస్క్వేర్ నిర్మాణం జరగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా అన్ని హంగులతో ఒక ఆకర్షణీయమైన కేంద్రంగా ఉండాలని, నవంబర్ నెలాఖరు నాటికి ఆ ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని చెప్పారు.

- ఏ ఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలి
- ఏఐ హబ్,టీ స్క్వేర్ పైన సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

**హైదరాబాద్ :**
ముఖ్యమంత్రి కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మంత్రి శ్రీధర్ బాబు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఏఐ హబ్, టీస్క్వేర్ నిర్మాణంపై సమీక్షించారు. హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఈ రెండు ప్రాజెక్టులపై ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. టీ స్క్వేర్ నగరంలోనే ఒక ఐకానిక్ భవనంలా ఉండాలని, అందుకు అనుగుణంగా నిర్మాణంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. టీస్క్వేర్ ఒక కేంద్రబిందువులా పర్యాటకులను ఆకర్షించడం, రెస్టారెంట్లు, వ్యాపార నిర్వహణ, కార్పొరేట్ వ్యవహారాల వంటి అంశాలు పరిగణలోకి తీసుకుని డిజైన్ రూపొందించాలని చెప్పారు. ఆ ప్రాంతం 24 గంటలూ సందర్శకులను ఆకట్టుకునేలా ఆ ప్రదేశాన్ని తీర్చిదిద్దాలి. పెద్ద ఎలక్ట్రానిక్ డిస్‌ప్లేలు, రంగురంగుల డిజిటల్ ప్రకటనల ద్వారా ప్రపంచ స్థాయి డిజిటల్ డిస్‌ప్లేతో రూపొందించాలి. యాపిల్ లాంటి ప్రపంచ దిగ్గజ సంస్థలు సైతం అక్కడ వ్యాపారం నిర్వహించేలా ఉండాలి. వినోదం, సాంస్కృతిక కార్యక్రమాలు, వాణిజ్య కార్యకలాపాలతో పాటు కార్పొరేట్ అవసరాలకు అనుగుణంగా టీస్క్వేర్ రూపుదిద్దుకోవాలి.. అని చెప్పారు. హైదరాబాద్‌లో ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుపై ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.

## రేవంత్ పులి కాదు పిల్లి



**హైదరాబాద్, అక్టోబరు 11:**
సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు... నల్లమల పిల్లి" అని ఆయన ఘాటుగా విమర్శించారు. పొరుగు రాష్ట్రాలు కృష్ణా, గోదావరి జలాలను తరలించుకుపోతుంటే తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో సీఎం పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. శనివారం నాడు తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను పరామర్శించేందుకు ఇటీవల కర్ణాటకకు వెళ్లిన రేవంత్ రెడ్డి, అక్కడి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి శివకుమార్‌తో ఆలమట్టి డ్యాం ఎత్తు పెంపు అంశంపై ఎందుకు

...మిగతాది 2 లో

## అఖిలేశ్ యాదవ్ ఫేస్‌బుక్ అకౌంట్ సస్పెండ్



**న్యూఢిల్లీ అక్టోబర్ 11 :**
సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ఫేస్‌బుక్ అకౌంట్‌ను సస్పెండ్ చేశారు. దీంతో ఆ పార్టీ తీవ్ర విమర్శలు చేసింది. అఖిలేశ్ యాదవ్ ఫేస్‌బుక్ అకౌంట్‌కు 80 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయంలో ఆ పేజీ ఆఫ్‌లైన్‌లోకి వెళ్లింది. యూపీ మాజీ సీఎం అఖిలేశ్..


...మిగతాది 2 లో

## 16న తెలంగాణ కేబినెట్



**హైదరాబాద్, అక్టోబరు 11:**
తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల అంశం రోజుకో మలుపు తిరుగుతోంది. ప్రభుత్వం రిజర్వేషన్లకు సంబంధించి స్పెషల్ జీవోలు తీసుకొచ్చి ఎన్నికలకు సిద్ధమైంది. అటు ఎన్నికల సంఘం సైతం షెడ్యూల్‌తో పాటు నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. అంతా ఎన్నికల మోడ్‌లోకి వెళ్లిన వేళ హైకోర్టు ప్రభుత్వానికి బిగ్ షాక్ ఇచ్చింది. రిజర్వేషన్లను నిలిపివేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. పాత పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. దీంతో హైకోర్టు తీర్పుపై ప్రభుత్వం ఏ విధంగా ముందుగా సాగుతుందనే ఆసక్తి అందరిలో నెలకొంది.ఈ నెల 15న తెలంగాణ కేబినెట్ భేటీ కానుంది. సీఎం రేవంత్ అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో స్థానిక ఎన్నికలు, బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పుపై కేబినెట్ ప్రధానంగా చర్చించనుంది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు ఉన్న మార్గాలేంటీ అనే అంశంపై చర్చించనున్నారు. అదేవిధంగా రిజర్వేషన్ల అంశంపై సుప్రీం కోర్టులో పోరాడేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుంది. సుప్రీంలో స్పెషల్ లీవ్ పిటిషన్ వేయాలని నిర్ణయించింది.కాగా పాత విధానంలో స్థానిక ఎన్నికలకు అడ్డంకులేవీ లేవని హైకోర్టు తెలిపింది. ఓపెన్ కేటగిరీలో స్థానిక ఎన్నికలు జరుపుకోవచ్చని చెప్పింది. ఎన్నికల ప్రక్రియలో తాము జోక్యం చేసుకోవడం లేదన్న న్యాయస్థానం.. రిజర్వేషన్ల 50శాతం పరిమితిని పరిగణనలోకి తీసుకుంటున్నట్లు స్పష్టం చేసింది. ఈ క్రమంలోజీవోలు 9, 41, 42 అమలు నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా పాత విధానంలో ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు 10శాతం, బీసీలకు 25శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి.

## నేను లెఫ్టిస్టూ కాదు.. రైటిస్టూ కాదు



**విజయవాడ, అక్టోబరు 11**
స్త్రీ శక్తి అసమాన్యం. సూర్యుడిని సైతం మింగేయగలిగేంత అమోఘమైన శక్తి వారి సొంతం. భారతీయ సంస్కృతి, సంప్రదాయం, ధర్మం మహిళలకు అత్యున్నతమైన స్థానం ఇచ్చిందని' ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. తనకు పుస్తకాలు చదవడం చిన్నప్పటి నుంచి అలవాటు అని, మొదటగా నాకు మా అమ్మ బుచ్చిబాబు రాసిన 'చివరకు మిగిలేది' అనే పుస్తకం ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. ఆమె సూర్యుడిని కబళించింది అనే పుస్తకం రాసిన లక్ష్మీ ముర్డేశ్వర్ పురి అత్యున్నత పదవులు నిర్వహించి, మరో వైపు పుస్తకాలు రాయడం గొప్ప విషయం అని ప్రశంసించారులక్ష్మీ ముర్డేశ్వర్ పురి లాంటి ఎందరో ఉన్నతమైన నారీమణుల ఆలోచన మహిళా సాధికారతకు అద్దంపడుతుందన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి వారి కళాక్షేత్రంలో జరిగిన 'ఆమె సూర్యుడిని కబళించింది' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. లక్ష్మీ ముర్డేశ్వర్ పురి రచించిన నవల తెలుగు

...మిగతాది 2 లో

## దేశంలోనే అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు

- గోదావరి- బనకచర్ల ప్రాజెక్టు, ఆల్మట్టి ఎత్తు పెంపునకు తాము వ్యతిరేకం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్ అక్టోబర్ 11:**
దేశంలోనే అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డుకెక్కిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. త్వరలో ధాన్యం కొనుగోళ్లు కూడా ప్రారంభం అవుతాయని అన్నారు. ఈ సందర్భంగా హనుమ కొండలో ఉత్తమ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా

...మిగతాది 2 లో

## భవానీ నీ ధైర్యం సూపర్



**హైదరాబాద్, అక్టోబరు 11:**
హైదరాబాద్ నగరంలో చోటుచేసుకున్న ఓ సంఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చిన్న వయస్సులోనూ అసాధారణ ధైర్యం చూపిన ఓ బాలిక అందరి ప్రశంసలు అందుకుంటోంది.వివరాల్లోకి వెళ్తే.. మేడ్చల్ జిల్లా చింతల్‌లోని భగత్‌సింగ్ నగర్‌లో గురువారం మధ్యాహ్నం ఓ వ్యక్తి చోరీకి యత్నించాడు. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో.. దొంగ పక్కా ప్లాన్ వేసుకుని వచ్చాడు. తాళాలు వేసి లేని ఇంటి తలుపు తెరిచి లోపలికి దూరాడు. భగత్ సింగ్ నగర్ రోడ్ నెంబర్ 12లో ఉమామహేశ్వరి ఓ ఇంట్లో

...మిగతాది 2 లో

## మళ్లీ ఉద్యోగంలోకి రిషి సునాక్



**లండన్, అక్టోబరు 11:**
రిషి సునాక్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. బ్రిటన్ ప్రధానిగా ఇన్ఫోసిస్ ఫౌండర్ నారాయణమూర్తి అల్లుడిగా బాగానే ఫేమస్ అయ్యారు. ఇప్పుడు మైక్రోసాఫ్ట్ లో ఉద్యోగంలో చేరి అందర్నీ ఆశ్చర్యపరిచారు. యునైటెడ్ కింగ్‌డమ్ మాజీ ప్రధానమంత్రి రిషి సునాక్, అమెరికా టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్ ఆంత్రోపిక్‌లో సీనియర్ అడ్వైజర్, స్ట్రాటజిక్ కన్సల్టెంట్‌గా చేరారు. 2022 నుంచి 2024 వరకు యూకే ప్రధానమంత్రిగా పనిచేసిన సునాక్ టెక్నాలజీ రంగంలోకి తిరిగి అడుగుపెడుతున్నారు. యూకే అడ్వైజరీ కమిటీ ఆన్ బిజినెస్ అపాయింట్‌మెంట్స్ ఆమోదం లభించింది. అయితే, రెండేళ్ల పాటు సునాక్ యూకే ప్రభుత్వ మంత్రులను లాబీ చేయడం ఈ కంపెనీలకు యూకే ప్రభుత్వ కాంట్రాక్ట్‌లు సంపాదించడంలో సహాయం చేయకూడదని షరతు పెట్టింది. రిషి సునాక్ మైక్రోసాఫ్ట్, ఆంత్రోపిక్‌లో సీనియర్ అడ్వైజర్‌గా వ్యవహరిస్తూ, స్ట్రాటజిక్ కన్సల్టెంట్‌గా కంపెనీలకు మార్గదర్శనం అందిస్తారు. సునాక్ తన ప్రధానమంత్రి పదవి సమయంలో టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాలను ప్రోత్సహించారు. ప్రస్తుతం ఆయన బ్రిటిష్ పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగుతున్నారు. గతంలో గోల్డ్‌మన్ సాచ్స్‌లో పనిచేసిన అనుభవం ఉన్న సునాక్, ఇటీవల మళ్లీ ఆ సంస్థలో సీనియర్ రోల్ తీసుకున్నారు. ఇప్పుడు మైక్రోసాఫ్ట్, ఆంత్రోపిక్‌లో చేరడం ద్వారా కార్పొరేట్ ప్రపంచంలో రిషి పాత్ర మరింత బలపడింది. సునాక్ ఇన్ఫోసిస్ ఫౌండర్ నారాయణమూర్తి అల్లుడైనప్పటికి మైక్రోసాఫ్ట్ ను ఎంచుకున్నారు. మైక్రోసాఫ్ట్‌లో సునాక్ సీనియర్ అడ్వైజర్‌గా, కంపెనీ గ్లోబల్ స్ట్రాటజీ, పాలసీలపై సలహాలు ఇస్తారు.

▶▶ మొదటిపేజీ తరువాయి

## అఖిలేశ్ యాదవ్ ఫేస్‌బుక్ అకౌంట్ సస్పెండ్

ఎక్కువగా తన ఫేస్‌బుక్ పేజీలో రాజకీయ అభిప్రాయాలను వెల్లడిస్తారు. ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఆయన ఎఫ్‌బీలో రాసేవారు. ఆ అకౌంట్ ద్వారా ఆయన తన మద్దతుదారులతో నిత్యం టచ్‌లో ఉండేవారు. ఫేస్‌బుక్ అకౌంట్ సస్పెండ్ అయిన అంశంపై ఎస్పీ ప్రతినిధి ఫక్రుల్ హసన్ చాంద్ స్పందించారు. ప్రజా వ్యతిరేకతను అణిచివేసేందుకు బీజేపీ సర్కారు ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. సోషల్ మీడియా ఎక్స్‌లో ఆయన పోస్టు చేశారు. దేశంలోనే అతిపెద్ద మూడవ పార్టీ సమాజ్‌వాదీ పార్టీ అని, ఆ పార్టీకి చెందిన పేజీని సస్పెండ్ చేయడమంటే, ఇది నేరుగా ప్రజాస్వామ్యంపై దాడి అన్నారు. బీజేపీ అప్రకటిత ఎమర్జెన్సీ అమలు చేస్తోందన్నారు. ప్రతిపక్ష స్వరాన్ని నొక్కిపెడుతోందన్నారు. ప్రజా వ్యతిరేక బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా తమ పోరాటం ఆగదు అని ఆయన అన్నారు. అకౌంట్ సస్పెన్షన్ అంశంలో ఫేస్‌బుక్ పేరెంట్ కంపెనీ మెటా మాత్రం ఇప్పటి వరకు అధికారిక ప్రకటన చేయలేదు.

## రైతులకు దేశాభివృద్ధిలో ప్రధాన పాత్ర

మాట్లాడుతూ.. రైతులు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. గత ప్రభుత్వాలు రైతులను ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. ఎన్డియే ప్రభుత్వం వచ్చాక రైతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, రైతుల ప్రయోజనాల కోసం అనేక పథకాలు తీసుకొచ్చామని తెలియజేశారు. వ్యవసాయ రంగంలో నేడు రెండు పథకాలు ప్రారంభించడం సంతోషంగా ఉందని, ఏ పథకం ప్రారంభించినా పేదలను దృష్టిలో పెట్టుకునే చేస్తున్నామని అన్నారు. రైతుల ముఖాల్లో ఆనందం చూడాలనేదే తమ మొదటి ప్రాధాన్యత అని, రైతులకు ఎదురవుతున్న సవాళ్ల పరిష్కారంలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయని నరేంద్ర మోడీ పేర్కొన్నారు.

## నేను లెఫ్టిస్టూ కాదు.. రైటిస్టూ కాదు

అనువాద రూపం 'ఆమె సూర్యుడిని కబళించింది' పుస్తకాన్ని తెలుగులో సీనియర్ జర్నలిస్ట్ ఎ.కృష్ణారావు అనువదించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "పుస్తకాలు చదవడం వల్ల మానసిక దృఢత్వం ఏర్పడుతుంది. విశాలమైన, విస్తృతమైన ఆలోచనల్ని పెంపొందిస్తుంది. మానసిక పరిపక్వత మనలో పెరగడానికి సామాజిక అంశాలపై మనదైన అవగాహన పెంచుకోవడానికి పుస్తకాలు చదవాలి. నేను విభిన్నమైన పుస్తకాలను చదువుతాను. ఇప్పుడు కారులో వస్తూ వనవాసి అనే పుస్తకాన్ని మరోసారి చదివాను. 1914, 1920ల కాలంలో కోల్‌కతాలోని పరిస్థితి సామాజిక అంశాలను వనవాసిలో చక్కగా వివరించారు. ఒక్కో పుస్తకంలో ఒక్కో రకమైన అంశం దాగి ఉంటుంది. మన మెదడు చురుకుగా పని చేయడానికి, కొత్తగా ఆలోచించడానికి పుస్తక పఠనం ఉపయోగపడుతుంది. లక్ష్మీ పురి రాసిన పుస్తకంలో స్త్రీని అత్యంత శక్తిమంతమైన మనిషిగా చూపడం ఆమె ఉన్నతికి నిదర్శనం. నన్ను చాలా మంది లెఫ్ట్ భావాలు వదిలేసిన వ్యక్తిగా పేర్కొంటారు. కానీ నేనెప్పుడూ లెఫ్టిస్టు కాదు... అలాగనీ రైటిస్టూ కాదు.. నేను ఎప్పుడూ ఒకేలా ఉంటారు, ఒకేలా ఆలోచిస్తాను. వామపక్షవాదులు రాసిన పుస్తకాలు చదివాను, వారితో పరిచయాలు ఉన్నాయి. అలాగే జాతీయవాద భావాలు ఉన్న పుస్తకాలు సైతం చదువుతాను. భారతీయ సంస్కృతి, మన ధర్మం గురించి తెలుసుకుంటాను. దేశ భక్తి విషయంలో స్పష్టమైన అభిప్రాయం ఉంది. బయటకు వెళ్లినప్పుడు కూడా విభిన్న రకాల పుస్తకాలను వెతికి కొంటా. ఎందుకంటే ప్రతి పుస్తకం విలువైనదే. మనకు పుట్టుకతోనే దేశభక్తి రావాలని కోరుకునే వ్యక్తిని నేను' అన్నారు పవన్ కళ్యాణ్. లక్ష్మీ పురి రాసిన ఆమె సూర్యుడిని కబళించింది పుస్తకం భారతీయ మహిళల శక్తిని చాటి చెబుతుంది. ఈ పుస్తకంలో మాలతి అనే పాత్రను వర్ణించడం, ఆ పాత్రను బలంగా ముందుకు తీసుకువెళ్లడంలో శ్రీమతి లక్ష్మీ పురి గారి రచనా శక్తి గొప్పగా అనిపిస్తుంది. చదివించేలా ఆమె రచనా శైలి ఉంటుంది. అందరిలో ఉత్సుకతను రేపేలా పుస్తకానికి పేరు పెట్టడం విశేషం. భారత వ్యవస్థ పూర్తిగా మాతృస్వామ్య వ్యవస్థ. స్త్రీని గౌరవించుకోవడంలో, ఆమెను పూజించడాన్ని భారతీయులు గొప్పగా భావిస్తారు. పుస్తకం విషయానికి వస్తే పీకా అనే యువకుడు మాలతి, కమలలను ఏడిపిస్తూ ఉండడం, దానికి బలంగా మాలతి స్పందించడంతో మొదలై.. ఆమె శక్తి మరింత పెంపొందేలా పుస్తక రచనను తీసుకువెళ్లారు. ఇది ప్రతి ఒక్కరు చదవాల్సిన పుస్తకం 'ఆమె సూర్యుడిని కబళించింది' అన్నారు.

## రేవంత్ పులి కాదు పిల్లి

మాట్లాడలేదని హరీశ్ రావు నిలదీశారు. "ఆలమట్టి డ్యాం ఎత్తు పెంచితే తెలంగాణ ఎడారిగా మారుతుందన్న కనీస సోయి రేవంత్ రెడ్డికి లేదు. సొంత పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక ప్రభుత్వంతో రాహుల్ గాంధీ ద్వారా ఒక్క ఫోన్ కూడా చేయించలేని స్థితిలో ఆయన ఉన్నారు" అని విమర్శించారు. ఢిల్లీకి బ్యాగులు మోయడమే కాకుండా, రాష్ట్ర బాగోగులను కూడా పట్టించుకోవాలని హితవు పలికారు. పొరుగు రాష్ట్రాల నీటి వినియోగంపై హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. "ఏపీ 463 టీఎంసీలు, కర్ణాటక 112 టీఎంసీలు, మహారాష్ట్ర 74 టీఎంసీల నీటిని ఆపుకుంటే మన పరిస్థితి ఏంటి? కింద గోదావరి, పైన కృష్ణా నీళ్లు వాళ్లు తీసుకుపోతే మన బతుకులు ఏం కావాలి?" అని ఆయన ప్రశ్నించారు. తరచూ తనను తాను 'నల్లమల బిడ్డ' అని చెప్పుకునే రేవంత్ రెడ్డి, నల్లమలను ఆనుకుని ప్రవహించే కృష్ణా నదికి, మహబూబ్ నగర్ జిల్లాకు నష్టం జరుగుతుంటే ఎందుకు స్పందించడం లేదని హరీశ్ రావు మండిపడ్డారు. "నువ్వు నల్లమల పులివా, పిల్లివా, ఎలుకవా? పులి అయితే గర్జించేవాడివి. పిల్లివి, ఎలుకవు కాబట్టే మౌనంగా ఉన్నావు" అంటూ తీవ్ర పదజాలంతో విమర్శలు గుప్పించారు.

## భవానీ నీ ధైర్యం సూపర్

అద్దెకు ఉంటోంది. ఉదయం ఇంటికి తాళం వేసి పనికి వెళ్లిపోయింది. పైన ఉన్న ఓనర్ కుమార్తె భవాని ఏదో పని మీద బయటకు వెళ్లేందుకు దిగింది. ఇంతలో ఉమా ఇంట్లో తలుపులు కాస్త తెరిచి ఉండటాన్ని గమనించింది. ఆమె పనికి వెళ్లింది కదా ఇంట్లో ఉన్నదెవరో అని ఉమ ఆంటీ అని పిలించింది. లోపలి నుంచి సమాధానం రాలేదు. అనుమానం వచ్చి లోపలికి వెళ్లి చూసింది. బెడ్‌రూంలో గుర్తు తెలియని వ్యక్తి కనిపించాడు. భవాని రావడాన్ని చూసిన దొంగ కూడా తప్పించుకునేందుకు ఎత్తు వేశాడు. తాను కూడా ఉమా కోసమే వచ్చినట్టు చెప్పాడు. అయితే ఆమె ఇంటికి మీరు ఎప్పుడూ రాలేదని ఎందుకు వచ్చారని ప్రశ్నించింది. వచ్చిన వాళ్లు బెడ్రూమ్‌లో ఏం చేస్తున్నారని నిలదీసింది. అంతే కాదు. అతని జేబులు, చేతులు చెక్ చేసింది. పరిస్థితి చేయి దాటిపోయిందని గ్రహించిన దొంగ భవానీని తోసేసి అక్కడి నుంచి పరారయ్యాడు. దొంగ నెట్టేయడంతో కింద పడిపోయిన భవాని గట్టిగా కేకలు వేసింది. దొంగా... దొంగా... అని అరిచింది. అయినా ఎవరూ పట్టించుకోలేదు. చివరకు తానే లేచి దొంగ వెంట పరుగెత్తింది. వీధికి సమీపంలో ఉన్న స్కూల్ వద్ద తెలిసిన వాళ్ళు కనిపిస్తే దొంగ వెళ్తున్నాడు పట్టుకోండని అరిచింది. వాళ్లు నువ్వే పట్టుకోపో అని వదిలేశారు. అప్పటికే దొంగ చాలా దూరం వెళ్లిపోయాడు. కనిపించకుండా పోయాడు. తిరిగి ఇంటికి వచ్చి విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పారు. అప్పుడు అప్రమత్తమైన తల్లిదండ్రులు ఉమాకు విషయాన్ని చేరవేశారు. వెంటనే మా భర్త ఇంటికి వచ్చి ఏం జరిగిందో తెలుసుకున్నాడు. మొత్తం చెక్ చేసి వస్తులేవీ పోలేదని తేల్చారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీసీటీవీ ఫుటేజ్‌లో కూడా భవాని దొంగ వెంట పరుగెత్తుతున్నట్టు రికార్డు అయ్యి ఉంది. అనుమానం వచ్చిన వెంటనే స్పందించి వస్తువులు చోరీ కాకుండా చూసిన భవానిని స్థానికులు అభినందించారు. సరైన సమయంలో స్పందించినందుకు ఉమా ఫ్యామిలీ కృతజ్ఞత చెప్పారు. ఆమె కేకలకు స్పందించి చుట్టుపక్కల వాళ్లు సరైన టైంలో స్పందించి ఉంటే దొంగను పట్టుకునే వాళ్లమని అంటున్నారు. మొత్తానికి భవాని మంచి సాహసమే చేసిందని అంటున్నారు. భయపడిపోకుండా ధైర్యంగా నిలదీసిందని మెచ్చుకుంటున్నారు. ఈ ఘటన వెలుగులోకి వచ్చిన తర్వాత చింతల్ పోలీసులు ఆ బాలిక ధైర్యాన్ని అభినందించారు. చిన్న వయస్సులోనూ భయపడకుండా దొంగను ఎదుర్కొని తరిమేయడం అసాధారణం అంటూ ప్రశంసించారు. పోలీసులు సీసీ కెమెరా దృశ్యాలను ఆధారంగా తీసుకుని దొంగను గుర్తించే ప్రయత్నాలు చేస్తున్నారు. భవాని ధైర్యసాహసం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్‌టాపిక్‌గా మారింది.

# మహాశాస్తా.. శాస్తి చేయవా...

**శబరిమల బంగారం వ్యవహారంలో మరో కీలక మలుపు చోటు చేసుకుంది. శబరిమల ఆలయ గర్భగుడిలో ఉండే అత్యంత పురాతన యోగదండం, దశాబ్దాల నాటి రుద్రాక్షమాల అదృశ్యమైనట్లు వెల్లడైంది. 2018లో ఈ వస్తువులను బంగారు పూత పూయించడానికి తరలించినప్పటికీ, అవి తిరిగి ఆలయానికి చేరలేదని సమాచారం.**



ఆలయ బోర్డు సభ్యుల కథనం ప్రకారం, యోగదండం బంగారు పూత కోసం తీసుకెళ్లిన తర్వాత, కొత్త యోగదండం వచ్చినప్పటికీ పాతది మాయమైంది. ప్రస్తుతం శబరిమల అయ్యప్ప క్షేత్రానికి సంబంధించిన ఓ వివాదం కేరళాలో నడుస్తోంది. అయ్యప్ప స్వామికి సంబంధించి కిలోల కొద్దీ బంగారం మాయమవ్వడంతో ఈ విషయం కాస్త కేరళ రాష్ట్రంలోనే కాదు దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. అయితే తాజాగా అయ్యప్ప క్షేత్రంలోని బంగారం మాయం అవ్వడం గురించి కొన్ని సంచలన విషయాలు బయటికి వస్తున్నాయి. ఇందులో భాగంగా ఇప్పుడు మనం ఓ విషయం గురించి చూద్దాం. 2019లో కేరళలోని అయ్యప్ప స్వామి గర్భగుడిలో ఉండే ద్వారపాలక విగ్రహాలకు బంగారం పూత పూయాలని వాటిని బయటకు తీశారు. అయితే ఆ సమయంలో మళ్ళీ గుడిలో పెట్టే సమయంలో దాదాపు నాలుగు కిలోల బంగారం మాయమైంది అనే విషయం వెలుగులోకి రావడంతో ఇది కాస్త హైకోర్టులోకి వెళ్ళింది. దాంతో పూర్తి జాబితా రెడీ చేయాలి అని మాజీ న్యాయమూర్తిని అక్కడి సర్వోన్నత న్యాయస్థానం నియమించింది. అయితే ఈ కేసు హైకోర్టులో ఉండగానే ఈ ఏడాది హైకోర్టులో ఉండగానే హై కోర్ట్ కి చెప్పకుండానే మళ్లీ విగ్రహాలు బంగారం పూత కోసం బయటికి తీశారు. అయితే ఈ వివాదం ఇలా కొనసాగుతున్న వేళ తాజాగా నేషనల్ మీడియా సంస్థలు స్టింగ్ ఆపరేషన్ నిర్వహించగా.. ఇందులో కొన్ని సంచలన విషయాలు బయటపడ్డాయి. అప్పట్లో మలయాళ నటుడు జయరాం ఇంట్లోకి పూజ నిర్వహించడం కోసం ఆ విగ్రహాలను తరలించారు అనే విషయం బయటపడింది. అయితే బంగారం పూత కోసం తీసిన ఆ విగ్రహాలను నేరుగా షాప్ కి తీసుకెళ్లకుండా కొన్ని ప్రైవేట్ ఆలయాలకు, వివిధ ప్రదేశాలకు తరలించి పూజలు నిర్వహించారు. మలయాళ నటుడు జయరాం ఇంట్లో పూజ కోసం విగ్రహాలని తరలించగా ఆ తర్వాత విగ్రహాలను శబరిమల తీసుకెళ్లారు. ఆ సమయంలో బంగారు కవచాలను జయరాం ఇంట్లో పూజలో పెట్టారు. మళ్ళీ పూజ అయిపోయాక శబరిమలకు తరలించారు. ఇలా విగ్రహాలను నేరుగా షాప్ కి కాకుండా ప్రైవేటు ప్లేసులకి వివిధ ప్రదేశాలకు ఎందుకు తరలించారు అనే అనుమానం వ్యక్తం అవుతుంది. గుడిలోని ద్వారపాలకులు, పీఠాలపై ఉన్న బంగారు పూతను టీడీబీ అధికారులు రహస్యంగా తీసేశారని శబరిమల ప్రత్యేక కమిషనర్ కేరళ హైకోర్టుకు నివేదించడంతో ఈ మొత్తం వ్యవహారం మొదలైంది. సెప్టెంబర్ 7న మరమ్మత్తుల కోసం చెన్నైకి పంపినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. అయితే 2019లో ఇలాగే మరమ్మత్తు చేసినప్పుడు కూడా బంగారం బరువులో తేడాలు వచ్చాయి. దీంతో కేరళ హైకోర్టు ఈసారి స్వయంగా విచారణ మొదలు పెట్టింది. విచారణలో తెలిసిన విషయాలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. 1.5 కిలోల బంగారం వాడిన ప్లేట్లను TDB రికార్డుల్లో 'రాగి పలకలు' అని తప్పుగా రాశారు. కానీ 1999లో ఆ క్లాడింగ్ కోసం 1.5 కిలోల బంగారం ఉపయోగించారనే వాస్తవాన్ని టీడీబీ దాచిపెట్టింది. శబరిమల సన్నిధానంలోని ముఖ్య భాగాలకు 1998లో విజయ్ మాల్యాకు చెందిన యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ మొత్తం 30.291 కిలోల బంగారాన్ని స్పాన్సర్ చేసింది. ఇందులో ద్వారపాలకుల క్లాడింగ్‌కు 1.564 కిలోల బంగారం వాడారు. ద్వారపాలకుల మరమ్మత్తులు సన్నిధానంలోనే జరగాలని TDB నిబంధనలు చెప్తున్నప్పటికీ, వాటిని మరమ్మత్తుల కోసం ఉన్నికృష్ణన్‌కు అప్పగించి చెన్నైకి పంపడం వివాదాస్పదంగా మారింది. 2019లో వస్తువులను అందుకున్న ఉన్నికృష్ణన్, వాటిని మరమ్మత్తు సంస్థకు పంపడానికి ముందే ఒక నెల రోజులు తనవద్దే ఉంచుకుని, చెన్నై, బెంగళూరులో నిధుల సేకరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో నటుడు జయరామ్ కూడా పాల్గొన్నారు. 2019లో మరమ్మత్తు తర్వాత తిరిగి వచ్చిన వస్తువుల బరువులో ఏకంగా 4.5 కిలోల బరువు తగ్గింది. కానీ బోర్డు దీన్ని పట్టించుకోలేదు. హైకోర్టు విచారణలో ట్రావెన్ కోర్ బోర్డు నిర్లక్ష్యం, అక్రమాలు బయటపడ్డాయి. 1.5 కిలోల బంగారం వాడిన ప్లేట్లను TDB తమ రికార్డుల్లో 'రాగి పలకలు'గా తప్పుగా నమోదు చేసింది. 1999లో ఆ క్లాడింగ్ కోసం 1.5 కిలోల బంగారం ఉపయోగించారనే వాస్తవాన్ని బోర్డు ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టింది. 1998లో విజయ్ మాల్యాకు చెందిన యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్, సన్నిధానంలోని ముఖ్య భాగాలకు మొత్తం 30.291 కిలోల బంగారాన్ని విరాళంగా ఇచ్చింది. ఇందులో ద్వారపాలకుల క్లాడింగ్‌కు 1.564 కిలోల బంగారం వాడారు. 4.5 కిలోల బంగారం మాయం వెనుక మిస్టరీద్వారపాలకుల మరమ్మత్తులు ఆలయ సన్నిధానంలోనే జరగాలనే TDB నిబంధన ఉన్నప్పటికీ, వాటిని మరమ్మత్తుల కోసం ఉన్నికృష్ణన్ అనే వ్యక్తికి అప్పగించి చెన్నైకి పంపడం వివాదాస్పదమైంది. 2019లో వస్తువులను అందుకున్న ఉన్నికృష్ణన్.. మరమ్మత్తు సంస్థకు పంపడానికి ముందే ఒక నెల రోజులు తనవద్దే ఉంచుకుని, చెన్నై, బెంగళూరులో నిధుల సేకరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఆ ఏడాది మరమ్మత్తు తర్వాత తిరిగి వచ్చిన వస్తువుల బరువులో ఏకంగా 4.5 కిలోల బరువు తగ్గింది. ఈ భారీ తేడాను కూడా బోర్డు పట్టించుకోలేదు. 2023లోనూ బంగారం పూత మరమ్మత్తు బాధ్యతను ఉన్నికృష్ణన్ మళ్లీ పొట్టి అనే వ్యాపారవేత్తకు అప్పగించారు. 2023లోనూ బంగారం పూత మరమ్మత్తు బాధ్యతను ఉన్నికృష్ణన్ పొట్టి అనే వ్యాపారవేత్తకు అప్పగించారు. ఈ ఆరోపణలు చాలా తీవ్రమైనవని గుర్తించిన హైకోర్టు ఈ మొత్తం వ్యవహారంపై దర్యాప్తు చేయడానికి పోలీసులతో సిట్ ఏర్పాటు చేసింది. అంతేకాదు గుడిలోని ఆస్తుల విలువను లెక్కించడానికి ఒక మాజీ న్యాయమూర్తిని కూడా నియమించింది. ఈ స్కామ్‌పై ప్రతిపక్షాలు కేరళ అసెంబ్లీలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశాయి. వెంటనే దేవాదాయ శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి. TDB నిర్లక్ష్యం, తప్పుడు రికార్డుల నమోదు, విలువైన ఆస్తుల విషయంలో గోప్యత పాటించడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ దర్యాప్తులో ఇంకా ఎన్నో కీలక విషయాలు బయటపడే అవకాశం ఉంది. మరి శబరిమల అయ్యప్ప బంగారం చోరీ పై ఏ విషయం బయటపడుతుందో వేచి చూడాలి.



## దేశంలోనే అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు

మారినప్పటికి వరిసాగులో రికార్డు సాధించామని, మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టుల నుంచి ఒక్క చుక్క కూడా నీరు ఎత్తిపోయలేదని తెలియజేశారు. బిఆర్ఎస్ హయాంలో గోదావరి, కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని మండిపడ్డారు. జడేజా మ్యాజిక్.. రెండో రోజు ఆట ముగిసేసరికి స్కోర్ ఎంతంటే.. మరిన్ని కనుగొనండి లైఫ్ స్టైల్ ఆధ్యాత్మిక పర్యటనలు బ్రేకింగ్ న్యూస్ తెలంగాణ వార్తాపత్రికలు చందా క్రైమ్ థ్రిల్లర్ పుస్తకాలు లైఫ్ స్టైల్ ఉత్పత్తులు తాజా వార్తలు రాజకీయ విశ్లేషణ పుస్తకాలు వ్యాపార సలహా సేవలు వీడియో ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్ గోదావరి, కృష్ణా జలాల్లో రాష్ట్ర హక్కులు కాపాడేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఉత్తమ్ పేర్కొన్నారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టుకు వ్యతిరేకమని ఇప్పటికే ఎన్నోసార్లు చెప్పామని, కర్ణాటకలో ఆల్మట్టి ఎత్తు పెంపునకు కూడా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. కృష్ణా జలాల్లో 511 టిఎంసిలు ఎపి ప్రభుత్వం తీసుకోవచ్చని సంతకాలు చేసిందని, కృష్ణాజలాల్లో తెలంగాణకు కేవలం 299 టిఎంసిలు చాలని సంతకం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. ఇప్పుడు కృష్ణా జలాల్లో 70 శాతం తెలంగాణకే కేటాయించాలని తాము వాదనలు వినిపిస్తున్నామని చెప్పారు. కృష్ణా బేసిన్ లో బిఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగా ఒక్క ప్రాజెక్టు కూడా కట్టలేదని, పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రమే నిర్మించిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## వరంగల్, నల్గొండలో ఇంక్యుబేషన్ కేంద్రాలు



- 'టీ-హబ్' తరహాలో ఏర్పాటు, కొత్త ఆలోచనలకు ప్రోత్సాహం
- 'ఫార్మసీ ఆఫ్ పర్పస్' గా తెలంగాణను మార్చాలన్నదే మా సంకల్పం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణను "ఇన్నోవేషన్ హబ్" గా మార్చాలన్నదే తమ సంకల్పమని, వరంగల్, నల్గొండలోనూ టీహబ్ తరహాలో ఇంక్యుబేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నట్లుగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇందుకు సంబంధించి త్వరలోనే కాకతీయ, మహాత్మాగాంధీ విశ్వ విద్యాలయాలతో ఎంవోయూ కుదుర్చుకోనున్నట్లుగా వివరించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో రెండ్రోజుల పాటు నిర్వహించనున్న 'కాకతీయ యూనివర్సిటీ ఫార్మా అలుమ్ని' గోల్డెన్ జూబ్లీ వేడుకలను శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సైన్స్ కు మానవత్వాన్ని జోడిస్తే ప్రతి ఆవిష్కరణ సమాజహితానికి బాటలు వేస్తుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణను గ్లోబల్ ఫార్మా, లైఫ్ సైన్సెస్ హబ్ గా మాత్రమే కాకుండా 'ఫార్మసీ ఆఫ్ పర్పస్'గానూ మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. రీసెర్చ్ ను మార్కెట్‌కు, పాలసీని రోగికి అనుసంధానించే సమగ్రమైన 360 డిగ్రీల ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. 18 నెలల్లోనే లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్తగా రూ.54వేల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. ఎలీ లిల్లీ లాంటి అంతర్జాతీయ ఫార్మా దిగ్గజ కంపెనీలను తెలంగాణకు తీసుకొచ్చి, ఇక్కడి యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. డాక్టర్ల కంటే వేగంగా రోగాలను నిర్ధారించినా, అనుభూతి చెందే మనసును మాత్రం ఏ యంత్రం భర్తీ చేయలేదన్నారు. దేశంలో తమ అనుభవాన్ని 'నాలెడ్జ్ ఇన్వెస్ట్ మెంట్'గా పెట్టేందుకు ముందుకు రావాలని ప్రవాసీ భారతీయ నిపుణులకు విజ్ఞప్తి చేశారు. పేటెంట్లను కాకుండా మీ ఆవిష్కరణ వల్ల ఎంత మందికి మేలు జరిగిందన్నదే చరిత్ర గుర్తుంచుకుంటుందని యువ ఇన్నోవేటర్స్ కు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కె.ప్రతాప్ రెడ్డి, డా.బి.ప్రభా శంకర్, రాంప్రసాద్ రెడ్డి, ప్రద్యుమ్న, డా.తామర విజయ్ కుమార్, ప్రొఫెసర్ భాస్కర్ ఆర్. జాస్తి, రాజేశ్వర్ తోట, ప్రొఫెసర్ జె. కృష్ణవేణి పాల్గొన్నారు.

# కమ్యూనిటీ వివాదాలను పరిష్కరించడంలో చురుకైన పాత్ర పోషించాలి

- స్వాతి మురారి, మహబూబాబాద్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి
- గార్లలో కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ప్రారంభోత్సవం

**జయభేరి, గార్ల, అక్టోబర్ 11:**



తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ద్వారా శిక్షణ పొందిన కమ్యూనిటీ మీడియేటర్లు తమ వద్దకు వచ్చిన కమ్యూనిటీ వివాదాలను పరిష్కరించడంలో చురుకైన పాత్ర పోషించాలని మహబూబాబాద్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో న్యాయమూర్తి కమ్యూనిటీ మీడియేషన్ కేంద్రాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జడ్జి స్వాతి మురారి మాట్లాడుతూ,పూర్వ కాలంలో కమ్యూనిటీ పెద్దల మాటకు సమాజంలో ఎంతో గౌరవం ఉండేదని,గ్రామాల్లో ఉండే రచ్చబండ, పంచాయితీలలో వారిచ్చే తీర్పులకు చట్టబద్ధత లేనప్పటికీ ఇరుపక్షాలు దానికి కట్టుబడి ఉండేవని తెలిపారు.ప్రస్తుతం వ్యవస్థ మారిందని,జనాభా పెరిగిన నిష్పత్తిలో కోర్టుల సంఖ్య పెరగలేదని,కేసుల సంఖ్య పెరిగిపోవడంతో ప్రత్యామ్నాయ పద్ధతుల్లో కేసులను పరిష్కరించడానికి కమ్యూనిటీ మీడియేషన్ కేంద్రాలు స్థాపించడమే ఏకైక మార్గంగా కనిపించడంతో గ్రామాల్లోఇప్పటికి కమ్యూనిటీ పెద్దల మాటలకు విలువ ఉండడం ఉంది,అందుకనే మధ్యప్రదేశ్,కేరళ వంటి రాష్ట్రాలలో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్స్ ఆచరణలో విజయవంతంగా నడుస్తున్నాయన్నారు.కేసుల సంఖ్య తగ్గిందని,దానిని పరిగణలోకి తీసుకుని మన రాష్ట్రంలో నిజామాబాద్, సంగారెడ్డి జిల్లాలలో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టి అవి కూడా విజయవంతంగా నడుస్తుండడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఐదు జిల్లాల కమ్యూనిటీ పెద్దలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి వారి చేత కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను ప్రారంభిస్తున్నామని తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో ప్రారంభించే గార్ల సెంటరే మొదటిది కావడం గమనార్హం అన్నారు.ఈ కేంద్రం కూడా ఎంతో విజయవంతంగా నడిచి,జిల్లాకు ఆదర్శంగా నిలుస్తుందని ఆశిద్దామని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజలకు వివిధ చట్టాల పట్ల అవగాహన కల్పించాలని కోరారు.బాల్యవివాహాలను నిరోధించటం,గంజాయి వంటి మహమ్మారులకు వ్యతిరేకంగా అవగాహన కల్పించాలని కోరారు.పద్దెనిమిది సంవత్సరాల వయస్సు లోపల ఉన్న బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే ఫోక్సో చట్టం కఠినంగా శిక్షిస్తుందని ఈ విషయంలో యువతకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మంగమ్మ, తహసీల్దార్ శారద,ఎస్సై రియాజ్ షాష,న్యాయవాదులు కృష్ణారెడ్డి,విశ్వ జంపాల, గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ నాయక్,సిబ్బంది శ్రీనివాస్,కమ్యూనిటీ మీడియేటర్స్ అలవాల రామకృష్ణ,గిన్నారపు మురళితారకరామారావు, పుట్టల వెంకటేశ్వర్లు,రాజకీయ నాయకులు,గ్రామ పెద్దలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



---



## పల్స్ పోలియో కార్యక్రమంకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

- 0 నుండి 5 సంవత్సరంలోపు పిల్లలందరికి కూడా తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలి
- డాక్టర్ వి విజయలక్ష్మి.. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ

**జయభేరి, షాద్ నగర్, అక్టోబర్ 11 :**

ఆదివారం 12 అక్టోబర్ రోజున నిర్వహించే సబ్ నేషనల్ ఇమ్యునైజేషన్ దినోత్సవం లో భాగంగా పల్స్ పోలియో కార్యక్రమమును తెలంగాణ రాష్ట్రంలో ఐదు జిల్లాల్లో రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, సంగారెడ్డి, హనుమకొండ లో నిర్వహిస్తున్నారు అని, అందుకుగాను షాద్ నగర్ డివిజన్లో అన్ని మండలాలలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రేపు నిర్వహించే పల్స్ పోలియో ప్రోగ్రామ్లకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగిందని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో ప్రోగ్రాంలో షాద్ నగర్ డివిజన్లోని మొత్తం 0 నుండి 5 సంవత్సరంల పిల్లలు 35,267 మంది కి చుక్కలు వేయనున్నామని తెలియజేశారు. ఇందుకుగాను 289 బూతులు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ బూతులలో 1168 మంది ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పనిచేస్తున్నారని, 29 మంది రూట్ సూపర్వైజర్లు పనిచేస్తున్నారని, 6 మొబైల్ టీమ్లు పనిచేస్తున్నాయని, డివిజన్లో 11 ట్రాన్సిస్ట్ (బస్టాండ్ లో, రైల్వే స్టేషన్లు) పాయింట్లలో బూతులు ఏర్పాటు చేశామని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు.

---

## పీసీబీ అధికారులతో పవన్ కళ్యాణ్ సమీక్ష


**జయభేరి, అమరావతి:**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో కూలంకషంగా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షలో కాకినాడ జిల్లా యంత్రాంగం పాల్గొంది. ఉప్పాడ తీరం ప్రాంతంలో కాలుష్య నియంత్రణ అంశాలపై సమీక్ష జరిగింది. కాకినాడ జిల్లాలో ఉన్న పారిశ్రామిక కాలుష్యం, మైనింగ్ మూలంగా తలెత్తుతున్న కాలుష్య ఇబ్బందులపై చర్చ జరిగింది. ప్రధానంగా పిఠాపురం నియోజక వర్గం పరిధిలో తీర ప్రాంత కాలుష్యం గురించి సమీక్ష సాగింది. పవన్ కళ్యాణ్ కాకినాడలో చేపట్టిన మత్స్యకారులతో మాట.. మంతిలో మత్స్యకారులు ప్రస్తావించిన అంశాలు, వారు వెలిబుచ్చిన సందేహాలపై పీసీబీ నుంచి వివరాలు తీసుకున్నారు. పొల్యూషన్ ఆడిట్ కి అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చ జరిగింది. కాకినాడ జిల్లాతోపాటు గోదావరి జిల్లాలలో ఉన్న కాలుష్య పరిస్థితులు, పర్యావరణ పరిరక్షణపై చర్చించారు.

---

# మొదటి ప్రయత్నంలోనే ఎంబీబీఎస్ సీటు సాధించిన ఏరుకొండ చరణ్ తేజ్

**జయభేరి, కొండమల్లేపల్లి :**



కొండమల్లేపల్లి మండల ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఏరుకొండ రాము లలిత దంపతుల కుమారుడు ఏరుకొండ చరణ్ తేజ్ మొదటి ప్రయత్నంలోనే ఎంబిబిఎస్ సీటు సాధించాడు. వివరాల్లోకి వెళితే కొండమల్లేపల్లి మండల పరిధిలోని జర్నలిస్టు కాలనీకి చెందిన ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఏరుకొండ రాము లలితల కుమారుడు ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షలో ఎయిమ్స్ లో 43388 ర్యాంకు సాధించాడు. స్టేట్లో 649 ర్యాంకు సాధించాడు. ఇటీవల నిర్వహించిన ఎంబిబిఎస్ కౌన్సిలింగ్లో వరంగల్లోని కాకతీయ మెడికల్ కళాశాలలో సీటు వచ్చింది. చరణ్ తేజ్ ఎల్కేజీ నుండి ఫిఫ్త్ వరకు కొండమల్లేపల్లి పట్టణంలోని శ్రీ కృష్ణవేణి ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో చదివాడు.

ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు దేవరకొండ పట్టణంలోని ఎస్ పి ఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పూర్తిచేసి పదవ తరగతి లో 9.7 మార్కులు సాధించాడు. ఇంటర్ బైపీసీ హైదరాబాదులోని శ్రీ చైతన్య కళాశాలలో చదివి 937 మార్కులు సాధించాడు.నీట్ పరీక్షలో 508 మార్కులు,43388 ర్యాంకు సాధించాడు. తెలంగాణ స్టేట్ లో 649 ర్యాంకు సాధించాడు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కౌన్సిలింగ్లో వరంగల్ లోని కాకతీయ మెడికల్ కళాశాలలో సీటు సాధించాడు. దీంతో మొదటి ప్రయత్నంలోనే ఎంబిబిఎస్ సీట్ సాధించిన చరణ్ తేజను వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు అభినందించారు. పిల్లలు ఉన్నత విద్య చదివి మంచి గుర్తింపు పొందినప్పుడే తమకు ఆనందంగా ఉంటుందని తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఉన్నత విద్యను అభ్యసించి ముందుకెళ్లాలని కోరారు. వైద్య వృత్తిని ఎంచుకోవడమే సేవా తత్వం ఉన్న విద్యార్థుల లక్షణమని ప్రజాసేవలో పాత్రులు కావడం అదృష్టం అన్నారు. సమాజంలో వైద్యుడిని భగవంతుడితో సమానంగా చూస్తారని అలాంటి వైద్య వృత్తిని తమ కుమారుడు ఎన్నుకోవడం గర్వంగా ఉందని,సంతోషంగా ఉందని కుటుంబ సభ్యులు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఏరుకొండ చరణ్ తేజ్ బాల్యం నుండి విద్యలో ప్రతిభ కనబరచుతు పెద్దలపట్ల గౌరవం,భక్తి భావం ఉన్న విద్యార్థిగా గుర్తింపు పొందాడు. ఇదే సత్ప్రవర్తనతో మునుముందు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నతమైన ఆశయాలను నెరవేర్చుకోవాలని పలువురు ఆశీర్వదించారు.ప్రభుత్వాలు తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వసతులు కల్పించి ప్రోత్సాహకంగా నిలవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా చరణ్ తేజ మాట్లాడుతూ నేను ఇంతటి వాడిని కావడానికి మా తల్లిదండ్రులు, గురువులే కారణం. వారికి జీవితాంతం రుణపడి ఉంటా. సమాజం గర్వపడేలా కష్టపడి చదివి ఉన్నత విద్యను అభ్యసిస్తా అని అన్నారు.

---

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో గులాబీ పార్టీ ఘన విజయం సాధిస్తుంది

- ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపద్యంలో విస్తృత స్థాయి సమావేశం
- మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి నివాసం లో సమావేశం
- సోమాజిగూడ డివిజన్ ఇంచార్జిగా ఎమ్మెల్సి నవీన్ రెడ్డి

**జయభేరి, షాద్ నగర్, అక్టోబర్ 11 :**



జూబ్లీహిల్స్ లో జరగనున్న ఉపఎన్నికలలో బీఆర్ఎస్ గులాబి పార్టీ అభ్యర్థి దివంగత నేత మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీత ఘనవిజయం సాదిస్తారని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ లో ఉప ఎన్నికలు జరగనున్న సందర్భంగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నివాసములో జరిగిన సమావేశంలో ఎమ్మెల్సిలు నవీన్ రెడ్డి, యల్ రమణ,ఎమ్మెల్యేలు లక్ష్మా రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి,కార్పొరేటర్ సోమా శేఖర్ రెడ్డి,ఆయా కాలనీ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ లోని సోమాజిగూడ డివిజన్ ఎన్నికల ఇంచార్జిగా నియమితులైన ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ; జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బీఆర్ఎస్ తప్పకుండా విజయం సాధిస్తుందని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని హైదరాబాద్ పట్టణ ప్రజలు మర్చిపోలేరని,ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఓట్లు అడుగుతున్న కాంగ్రెస్ కి జూబ్లీహిల్స్ పట్టణ ప్రజలు గట్టిగా ఎదురు తిరుగుతారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు పూర్తి స్థాయిలో వివరిస్తామని ప్రజలను అభివృద్ధి పేరుతో మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ఏమాత్రం చోటు ఉండబోదని అన్నారు. ఇప్పటికే ప్రజల్లో తీవ్రత వ్యతిరేకత వచ్చిందని భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి ఏమాత్రం లేదని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు కచ్చితంగా కారు విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.

---



## ఘనంగా జనగామ జిల్లా ఆవిర్భావ సంబరాలు

**జయభేరి, జనగామ :**

జనగామ జిల్లా కేంద్రంలో సోషల్ వాయిస్ అప్ ఫౌండషన్ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక ఎన్ ఎం ఆర్ గార్డెన్స్ లో జనగామ జిల్లా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళంపల్లి రాజు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా మాజీ ఉప ముఖ్య మంత్రి తాటికొండ రాజయ్య, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పసునూరి రవీందర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులకు ముఖ్య అతిధుల చేతుల మీదుగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారుడు గండి నాగరాజు, Dr తాటికొండ రాజయ్య మాట్లాడుతూ జనగాం జిల్లా కోసం జనగామ ప్రజలు గొప్ప పోరాటం చేశారని, గణపురం 5 మండలాలు జనగామ జిల్లాలో కలిపామని ఎప్పటికీ జనగామ జిల్లా కేంద్రం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యమకారులపై కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

---

## ప్రతి ఒక్కరూ అయ్యప్ప స్వామి అనుగ్రహం పొందాలి

- దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది
- ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి
- బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**జయభేరి, దేవరకొండ :**

ప్రతి ఒక్కరూ అయ్యప్ప స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం దేవరకొండ పట్టణములో అయ్యప్ప స్వామి సేవా సదన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.....దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్ గౌడ్, మకాం చంద్రమౌళి (CM),బొడ్డుపల్లి కృష్ణ,మాడం రాములు,నల్లగాసు సత్యనారాయణ,పగిడిమర్రి సతీష్, చేరుపల్లి జయలక్ష్మి ,జనీబాబ, వాజిద్ టీ, వడత్య బాలు, పాత్లవత్ లక్ష్మణ్, వడత్య గణేష్,రాజు,మణి, తదితరులు ఉన్నారు.

---

## అంతిమయాత్ర పాల్గొన్న సోదా రామకృష్ణ



**జయభేరి, పరకాల, అక్టోబర్ 11:**

పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరీ విజయపాల్ రెడ్డి తల్లి కీ,,శే,, రంగమ్మ అనారోగ్యంతో మరణించగా శనివారం వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అంతిమయాత్రలో పాల్గొన్న పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ, నివాళులర్పించిన వారిలో రామకృష్ణ తో పాటుగా మాజీ కౌన్సిలర్స్ నల్లెల్ల అనిల్ కుమార్, ఏకు రాజు, అడప రాము తదితరులు పాల్గొన్నారు.

---

## కల్లుగీత కార్మిక సంఘం మహాసభను విజయవంతం చేయాలి




**జయభేరి, తుర్కపల్లి, అక్టోబర్ 11:**

కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాల్గవ మహాసభను ఈనెల 28వ తేదీన చౌటుప్పల్లో నిర్వహిస్తున్నట్లు ఇట్టి మహాసభను విజయవంతం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మారగోని శ్రీరామ్ మూర్తి అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో దత్తాయ పల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కొక్కొండ లింగయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటేష్ గౌడ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ కొండం బాలయ్య గౌడ్, ,ఎరుకల స్వామి గౌడ్, కరె రాజ్ కుమార్ గౌడ్, నాయకులు, కొండం నర్సింలు గౌడ్,పాల బాల్ శెట్టి గౌడ్,పాల జెమ్మయ్య గౌడ్,కూరెల్లి రాజాలు గౌడ్, పాల నర్సింలు గౌడ్,పాల సత్తయ్య గౌడ్,పాల చంద్రయ్య గౌడ్,పాల హరీశ్ గౌడ్,మార్క మల్లేష్ గౌడ్,కానుగు శ్రీను గౌడ్, బాల్ రాజ్ గౌడ్, పాల్గొన్నారు.

ప్రభాత జయభేరి

# స్థానిక సంస్థల ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్

- బిఆర్ఎస్ పార్టీలో బారీగా చేరికలు
- నయ వంచక కాంగ్రెస్ పాలనను ప్రజల్లో ఎండగట్టాలి
- మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకొని గద్దె నెక్కింది
- కాంగ్రెస్ పార్టీ ని రేవంత్ రెడ్డి తో ప్రజల పక్షాన నిలదీసి కోట్లాడేది బిఆర్ఎస్ పార్టీ మాత్రమే
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తుంది కానీ ఏ ఒక్క హామీ కుడా సక్రమంగా అమలు చేయలేదు.



**జయభేరి, డిండి :**

డిండి మండలం ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన 100మంది కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. పార్టిలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకొని గద్దె నెక్కింది అని ఆయన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ని రేవంత్ రెడ్డి తో ప్రజల పక్షాన నీలదీసి కోట్లాడేది బిఆర్ఎస్ పార్టీ మాత్రమే అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తుంది కానీ ఏ ఒక్క హామీ కుడా సక్రమంగా అమలు చేయలేదు అని ఆయన తెలిపారు.పథకాల అమలు తక్కువ... ప్రచారం ఎక్కువ అన్న తీరున కాంగ్రెస్ పార్టీ పాలన సాగుతుంది అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పాలనలో సబ్బండవర్గాలు ఆందోళన బాట పట్టాయి అని ఆయన అన్నారు.స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పదేండ్ల పాటు అభివృద్ధి మార్గంలో పరుగులు తీసిన తెలంగాణ అని అన్నారు.నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వల్ల సంక్షోభంలో కూరుకుపోయింది అని తెలిపారు. నిరుద్యోగులు, రైతులు, విద్యార్థులు రోడ్డెక్కారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు అని అన్నారు. ప్రజాపాలన అంటూ ఎన్నికల్లో ఊదరగొట్టిన హస్తం పార్టీ నేతలు తెలంగాణలో సమస్యలను చెప్పుకునేందుకు కూడా అవకాశం లేకుండా చేశారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఎప్పుడో అటకెక్కించిన ప్రభుత్వ పెద్దలు బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన సంక్షేమ పథకాలకూ తిలోదకాలిచ్చారు అని అన్నారు. నమ్మించి నట్టేట ముంచిన సర్కారుపై ప్రజల్లో అడుగడుగునా ఆగ్రహావేశాలు పెల్లుబికాయి అని తెలిపారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా అని అన్నారు. స్థానిక ఎన్నికలలో సత్తాచాటాలి అని పిలుపునిచ్చారు.ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం అయింది అని తెలిపారు. బడికి పోయే పిల్లల నుండి పింఛన్లు అందుకునే అవ్వా తాతల దాకా రోడ్లు ఎక్కారంటే ఆ ఘనత రేవంత్ రెడ్డిదే అని తెలిపారు.కేసీఆర్ గారు బతుకమ్మ పండుగ వేల చీరెలు ఇచ్చిండు. కేసీఆర్ కిట్లు, న్యూట్రీషన్ కిట్లు ఇచ్చిండు, చెరువుల్లో చేపలు వేసిండు. గొర్రెలు ఇచ్చిండు కేసీఆర్ ప్రభుత్వం పోయాక అన్నీ పోయాయి అని అన్నారు. నేడు 10వేలు, రేపయితే 15వేల రైతు భరోసా అన్నరు.మహిళలకు 2500 అన్నడు. ప్రతి మహిళకు 25వేల బాకీ పడ్డడు అని తెలిపారు.కేసీఆర్ చెప్పినట్టు కాంగ్రెస్ పార్టీ ఆనాటి రోజులు తెచ్చింది అని ఆయన తెలిపారు.రైతు రాజ్యం కాదు.. కాంగ్రెస్ పార్టీ దగా రాజ్యం అని ఆయన అన్నారు.రేవంత్ రెడ్డి చేసిన అప్పుతో ఢిల్లీకి మూటలు కట్టుడు తప్ప ఎం చేసాడు సమాధానం ఉందా అని ఆయన అన్నారు.బిఅర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం అని ఆయన తెలిపారు.పార్టిలో చేరిన వారిలో కడారీ దేవయ్య యాదవ్,మాజీ సర్పంచ్ పర్వతాలు, మాజీ సర్పంచ్ పేట వెంకటయ్య, గోలి శ్రీనివాస్ రెడ్డి, యాసాని భూపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వర్ రావు, మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, యాదగిరి రావు, సురేష్,తదితరులు పాల్గొన్నారు.




## శిల్పాస్ IVF ఫెర్టిలిటీ క్లినిక్ ప్రారంభోత్సవం


- పీర్జాదిగూడలో మహిళల ఆరోగ్య సంరక్షణకు బలం

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ అత్యాధునిక సంతానోత్పత్తి చికిత్సలు మరియు సమగ్ర మహిళా ఆరోగ్య సంరక్షణకు అంకితమైన నూతన వైద్య కేంద్రం, శిల్పాస్ IVF ఫెర్టిలిటీ క్లినిక్ యొక్క శుభ ప్రారంభోత్సవంతో పీర్జాదిగూడలో ఆరోగ్య సంరక్షణ రంగం ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది. ప్రారంభోత్సవం మరియు ప్రముఖుల భాగస్వామ్యం. ఈ కేంద్రం యొక్క అధికారిక ప్రారంభోత్సవాన్ని అతిథులు, ప్రముఖులు సంయుక్తంగా నిర్వహించారు. సుధీర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు, మేడ్చల్. వజ్రేశ్ యాదవ్, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్. అమర్ సింగ్, మాజీ మేయర్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్, అజయ్ యాదవ్, మాజీ మేయర్. మాజీ మేయర్ అమర్ సింగ్ తమ ప్రసంగంలో, డాక్టర్ శిల్ప నిస్వార్థమైన అంకిత భావం మరియు అద్భుతమైన సేవా దృక్పథం పట్ల ప్రశంసల వర్షం కురిపించారు. వారు మాట్లాడుతూ, "సంతాన భాగ్యం కోసం ఎదురుచూసే కుటుంబాలకు భరోసా ఇస్తూ, ఈ క్లినిక్ కేవలం వైద్య సేవలు మాత్రమే కాక, మన నగరంలోని మహిళల ఆరోగ్యానికి, కుటుంబాల సంపూర్ణ శ్రేయస్సుకు దివ్యమైన ఆశీర్వాదంగా నిలుస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు," అని తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ వేడుకలో శివ గౌడ్ మాజీ ఉప మేయర్, నవీన్ రెడ్డి మాజీ కార్పొరేటర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంజి రెడ్డి, జైపాల్ రెడ్డితో సహా అనేక మంది ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నూతన కమిటీని సన్మానించిన తుంగతుర్తి రవి

- కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని సూచన
- శ్రీకృష్ణ నగర్ నూతన అధ్యక్షుడిగా దేవేందర్ వేముల



**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీకృష్ణ నగర్ కాలనీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. శ్రీకృష్ణ నగర్ కాలనీ నూతన అధ్యక్షుడుగా దేవేందర్ వేముల, ఉపాధ్యక్షుడిగా జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆది చంద్రా రెడ్డి, జాయింట్ సెక్రటరీగా సురేష్, కోశాధికారిగా కే శ్రీ పాల్, సలహాదారులుగా వెంకట్ రెడ్డి, వినోద్,రాజేష్ ఎన్నికైన సందర్భంగా పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలకతీతంగా కాలనీ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలని సూచిస్తూ, కాలనీ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తుంగతుర్తి రవి అన్నారు.

## మంత్రుల మధ్య మేడారం పనుల పంచాయితీ



**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 11:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టైం బాగా లేనట్టు కనిపిస్తోంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ అంశంపై న్యాయపరమైన చిక్కులు చుట్టుముట్టాయి. వీటితోనే ఉక్కిరిబిక్కిరి అవుతున్న టైంలో మంత్రుల పంచాయితీ కొత్త తలనొప్పిగా మారుతోంది. ఇప్పటికే పలువురు మంత్రుల మధ్య ఉన్న విభేదాలతో సతమతమవుతున్న క్రమంలో కొందరు నేరుగా మీడియా ముందే రచ్చ రచ్చ చేస్తున్నారు. దాన్ని పరిష్కరించి హమ్మయ్య అనుకునే లోపు మరో ఇద్దరు పంచాయితీ పెట్టారు. రేవంత్ టీంలో ఈసారి కొండా సురేఖ తన సహచర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై ఫిర్యాదు చేశారని తెలుస్తోంది. తన శాఖలో ఆయన జోక్యం ఎక్కువైందని సీఎం దృష్టికి తీసుకొచ్చినట్టు సమాచారం. ఈ మధ్య మేడారం వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడి అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేస్తామని మాట ఇచ్చారు. ఆ పనులే ఇద్దరి మంత్రుల మధ్య చిచ్చు పెట్టినట్టు చెబుతున్నారు. మేడారం పనుల్లో ఏడు కోట్ల విలువైన టెండర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలను ఇచ్చారను అంటున్నారు. తనకు తెలియకుండా తన మంత్రిత్వశాఖ పనుల్లో పొంగులేటి పెత్తనమేంటంటూ సురేఖ మండిపడ్డారని బోగట్టా.పొంగులేటిపై రాష్ట్ర ముఖ్యమంత్రికి, రాష్ట్ర పార్టీ నాయకత్వానికి ఫిర్యాదు చేశారు. ఇక్కడ పరిష్కారం లభించలేదని భావిస్తున్న కొండా సురేఖ ఢిల్లీ వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఆదివారం ఢిల్లీ బయల్దేరి వెళ్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సోమవారం అధినాయకత్వం అపాయింట్‌మెంట్ తీసుకొని పొంగులేటిపై ఫిర్యాదు చేస్తారని ఆమె సన్నిహితులు అంటున్న మాట. ఈ మధ్య కాలంలో మంత్రుల మధ్య పంచాయితీలు పెరిగిపోతున్నాయి. ప్రతిపక్షాల ఎత్తును గ్రహించి వాటికి అనుగుణంగా పైఎత్తులు వేయాల్సిన టైంలో ఇలా సొంత నేతల పంచాయితీలు ఏంటని ప్రభుత్వం, పార్టీ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొదట్లో అసలు ముఖ్యమంత్రితోనే ఏ మంత్రికి పడటం లేదని ప్రచారం జరిగింది. దాన్ని ముఖ్యమంత్రితోపాటు మంత్రులంతా ఖండించారు. తర్వాత నల్గొండ మంత్రుల మధ్య పంచాయితీ నడిచింది. బహిరంగంగానే వారిద్దరు మోహాలు చిట్లించుకున్న సంగతి ప్రజలంతా చూశారు.అది కాస్త ముగిసిపోయిందని అనుకున్న టైంలో పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మధ్య గొడవ రచ్చకెక్కింది. బహిరంగ వేదికపైనే ఇద్దరూ తిట్టుకున్నారు. మొత్తానికి పీసీసీ జోక్యం చేసుకొని పొన్నంతో సారీ చెప్పించి అడ్లూరిని కూల్ చేశారు. ఇలా ఆ వివాదాన్ని పరిష్కరించి ఇటు తిరిగే సరికి ఇక్కడ పొంగులేటి, కొండా సురేఖ మధ్య వార్ షురూ అయ్యింది. దీన్ని ఎలా పరిష్కరిస్తారో అన్న చర్చ పార్టీలో నడుస్తోంది. నిత్యం ప్రోటోకాల్ వివాదాలు, ప్రయార్టీ ఇవ్వడం లేదన్న మోహాలు మాడ్చుకున్న ఘటనలు రోజూ చూస్తూనే ఉన్నాం. వీటి సంగతి పీసీసీ చూసుకుంటోంది. కానీ అన్నింటినీ పరిష్కరించాల్సిన మంత్రులే ఇలా తగవులాడుకోవడం పార్టీని ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతోందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు.

## డిసీసీ అధ్యక్షుల ఎంపికలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- పార్టీ బలోపేతమే లక్ష్యంగా డీసీసీ అధ్యక్షుల ఎంపిక




**జయభేరి, షాద్ నగర్, అక్టోబర్ 11 :**

జనగామ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనగామ డీసీసీ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియలో భాగంగా నిర్వహించిన మీడియా సమావేశంలోలో షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ; ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునర్నిర్మాణంలో భాగంగా డీసీసీ అధ్యక్షులను నియామక ప్రక్రియ ప్రారంభిస్తున్నాం అని తెలిపారు. పార్టీ బలోపేతం కోసం పాటుపడే వ్యక్తికి మద్దతు ఇవ్వాలని కోరారు. అలాగే డీసీసీ ఎంపిక ప్రక్రియలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ,నాయకులు సహకరించాలని కోరారు. డీసీసీ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ లో భాగంగా జిల్లాలో ఉన్న 3 నియోజకవర్గాల్లో ఉన్న నాయకులను, కార్యకర్తలను 7 కలిసి వారి యొక్క అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. నాయకుల, కార్యకర్తల యొక్క అభిప్రాయాలను అధిష్టానానికి పంపి పార్టీ బలోపేతం కోసం పాటుపడే వ్యక్తిని డీసీసీ పదవికి సిఫారసు చేస్తామని అన్నారు. దుబాసిస్ పట్నాయక్ మాట్లాడుతూ...అభ్యర్థి ఎంపిక ప్రక్రియలో అందరి అభిప్రాయలను పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియలో ప్రతి కార్యకర్త, నాయకులు పాల్గొని సహకరించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో డీసీసీ ఎన్నికల అబ్జర్వర్, ఒడిశా రాష్ట్రానికి చెందిన దుబాసిస్ పట్నాయక్, పీసీసీ కోఆర్డినేటర్లు శ్రీకాంత్ యాదవ్, ఎండీ.ఆవేజ్, జువ్వాడి ఇందిరా రావు, ప్రస్తుత జనగాం జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరు ప్రతాప్ రెడ్డి, జనగాం జిల్లా ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హిమాలయాల్లో రజనీ

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 11:**

తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ ఎన్నో సంవత్సరాలుగా షూటింగ్‌ల నుండి విరామం తీసుకున్నప్పుడల్లా హిమాలయాల్లో సమయం గడుపుతుంటారు. తాను ఎంత ఆధ్యాత్మికవాదినో, అక్కడికి వెళ్లడం వల్ల తన మనస్సు ఎంత ప్రశాంతమవుతుందో అతడు అనేక ఇంటర్వ్యూలలో చెప్పారు. రజనీ ధ్యానం చేస్తూ, అభిమానులతో సెల్ఫీలు తీసుకుంటూ కనిపిస్తున్నారు.ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతున్న ఫోటోలలో రజనీకాంత్ ముదురు రంగు జంపర్, తెలుపు ప్యాంటు ధరించి ఉన్నాడు. ఒక ఫొటోలో కళ్ళు మూసుకుని, మహా అవతార్ బాబాజీ గుహ లోపల లోతైన ధ్యానంలో కూర్చుని ఉన్నారు. మరొక ఫొటలో అతడు చేతిలో కర్ర పట్టుకుని, మెట్లపై కూర్చుని ఫొటోకు పోజిచ్చారు.సాంప్రదాయ తెల్లటి దుస్తులు ధరించిన రజనీకాంత్.. శ్రీ బాబాజీ ఆశ్రమ నిర్వాహకులతో ముచ్చటిస్తున్న వీడియో కూడా బయటకు వచ్చింది. అతని టీమ్ ఈ వీడియోను ఎక్స్ లో పంచుకుంటూ.. "హిమాలయాల ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా సూపర్ స్టార్ రజనీకాంత్ బాబాజీ గుహ సమీపంలో ఉన్న శ్రీ బాబాజీ ఆశ్రమంలో స్వామీజీతో కలిసి పవిత్రమైన మధ్యాహ్న భోజనం చేశారు" అని రాసింది.మరో వీడియోలో రజనీకాంత్ కారు రోడ్డు పక్కన ఆగినట్లు చూపించారు. వెంటనే అభిమానులు సెల్ఫీలు తీసుకోవడానికి అతన్ని చుట్టుముట్టారు. రజనీ కూడ సంతోషంగా వాళ్లతో మాట్లాడి, సెల్ఫీలకు పోజిచ్చి ఫ్యాన్స్ ను ఖుషీ చేశారు. రజనీకాంత్ ఇటీవల ఆధ్యాత్మిక విరామం తీసుకుని. రిషికేశ్, బద్రీనాథ్ ధామ్‌లను సందర్శించారు. ఆ తర్వాత మహా అవతార్ బాబాజీ గుహకు వెళ్లారు. రోడ్డు పక్కన సాధారణ ఆహారం తింటున్న ఫోటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు

- హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్



**జయభేరి, యాదగిరిగుట్ట:**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి సేవలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ పూజలు చేశారు. శనివారం ఆయన హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కే. లక్ష్మణ్, జస్టిస్ కే. శరత్, జస్టిస్ కే.సుజన, జస్టిస్ వి రామకృష్ణా రెడ్డితో కలిసి యాదగిరిగుట్టకు చేరుకున్నారు. కొండపైకి చేరుకున్న వారికి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు, యాదగిరిగుట్ట ఆలయ ఇంచార్జి ఈవో రవి నాయక్ పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ప్రధానాలయానికి చేరుకున్న ఆయన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం ఆలయముఖ మండపంలో వారికి యాదగిరిగుట్ట ఆలయ ఇంచార్జి ఈవో రవి నాయక్ స్వామి వారి లడ్డు ప్రసాదం పాటు చిత్రపటాన్ని బహుకరించారు.


ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టర్ వీరారెడ్డి,రాచకొండ సీపీ సుధీర్ బాబు, డిసిపి ఆక్షాంశ్ యాదవ్, యాదగిరిగుట్టఏసీపీ శ్రీనివాస్ నాయుడు, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, భువనగిరి ఆర్డీవో కృష్ణా రెడ్డి, యాదగిరి గుట్ట తహసీల్దార్ గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## బీసి రిజర్వేషన్ల కోసం బంద్

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 11:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ ఈ నెల 14న తెలంగాణ బంద్‌కు పిలుపునిస్తున్నట్లు బీసీ నేత, ఎంపీ ఆర్. కృష్ణయ్య తెలిపారు. ఈ బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరుతూ ఆయన తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వారు తనకు తెలియజేశారని ఆర్. కృష్ణయ్య పేర్కొన్నారు.బీజేపీ నేతలను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, హైకోర్టు స్టేకు నిరసనగా, అలాగే ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని నిరసిస్తూ రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చామని అన్నారు. 22 బీసీ సంఘాలు సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. నామినేషన్ ప్రక్రియ ప్రారంభమయ్యే సమయంలో హైకోర్టు స్టే విధించడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. తమ బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.బీసీల నోటికాడి ముద్దను లాక్కుంటున్నారని ఆయన విమర్శించారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు అసెంబ్లీలో బీజేపీతో సహా అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని గుర్తు చేశారు. ఇది బీసీల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమని ఆయన అన్నారు. వ్యవస్థల మీద, ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచడానికే ఈ బంద్ అని స్పష్టం చేశారు. బీసీలను చిన్నచూపు చూస్తున్నారని, అందుకే తమ సత్తా ఏమిటో చూపిస్తామని ఆయన అన్నారు.



## నాన్న వల్లే సినిమాపై ఇష్టం పెరిగింది

బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ తనయుడు ఆర్యన్ ఖాన్ దర్శకుడిగా మారి రూపొందించిన తొలి వెబ్ సిరీస్ 'ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్' మంచి విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. ఈ సిరీస్ విజయానంతరం ఆర్యన్ ఖాన్ తొలిసారిగా ఓ ప్రముఖ అంతర్జాతీయ మీడియా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చాడు. ఈ సందర్భంగా తన తండ్రి షారుఖ్ ఖాన్‌తో ఉన్న అనుబంధం, ఫిల్మ్ మేకింగ్ పట్ల తనకు ఆసక్తి కలగడానికి గల కారణాలను పంచుకున్నాడు. సినిమా నిర్మాణం పట్ల నాన్నకు (షారుఖ్ ఖాన్) అపారమైన పరిజ్ఞానం ఉంది. వీఎఫ్ఎక్స్, లైటింగ్, కెమెరా పనితీరు... ఇలా ప్రతి సాంకేతిక అంశం గురించి ఆయన చాలా లోతుగా అధ్యయనం చేశారు. నేను చిన్నపిల్లాడిగా ఉన్నప్పుడు షూటింగ్ సెట్స్‌కు వెళ్లినప్పుడల్లా ఆయన నాకు ఎన్నో టెక్నికల్ విషయాలు చూపించేవారు అని ఆర్యన్ తెలిపాడు. షూటింగ్ సమయంలో నిజంగా బుల్లెట్ తగలదు.. కానీ దాన్ని తెరపై ఎలా చూపిస్తారు, లేదంటే విమానం ఎగరనప్పటికీ అది ఆకాశంలో ప్రయాణిస్తున్నట్లు ఎలా చిత్రీకరిస్తారు వంటి విషయాలను ఆయన నాకు వివరించేవారు. ఒక చిన్న పిల్లాడికి ఆ టెక్నిక్స్ అన్నీ చూస్తే అద్భుతంలా అనిపించేవి. అలా చిన్నప్పటి నుంచే నాలో ఫిల్మ్ మేకింగ్‌పై ఆసక్తి పెరిగింది అని ఆర్యన్ తన తండ్రి స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు.

లాక్‌డౌన్ సమయాన్ని తమ కుటుంబం ఎలా గడిపిందో కూడా ఆర్యన్ పంచుకున్నాడు. లాక్‌డౌన్ సమయంలో దాదాపు రెండేళ్ల పాటు పెద్దగా పని లేకపోవడంతో నేను నాన్న, చెల్లి సుహానా ఖాన్ కలిసి ఒక కథ రాసుకున్నాం. దాన్ని మా ఇంట్లోనే షార్ట్ ఫిల్మ్‌గా చిత్రీకరించాం అని వెల్లడించాడు. ఆ షార్ట్ ఫిల్మ్‌లో షారుఖ్, సుహానా నటీనటులుగా వ్యవహరించగా తాను సినిమాటోగ్రాఫర్ (డీఓపీ)గా పనిచేశానని ఆర్యన్ చెప్పుకొచ్చాడు. తన తొలి సిరీస్ విజయంపై ఆర్యన్ ఖాన్ స్పందిస్తూ ఈ సిరీస్‌లో మాపై (బాలీవుడ్ ప్రముఖులపై) మేమే సెటైర్లు వేసుకోవాలని నిర్ణయించుకున్నాం. అయితే ఎక్కడా కూడా ఎవరినీ అగౌరవపరచకూడదని హద్దులు దాటకుండా చూసుకోవాలని భావించాం. ఇండస్ట్రీలో ఉంటూ ఇండస్ట్రీ గురించే కథను చెప్పేటప్పుడు ఆ గౌరవాన్ని తప్పకుండా పాటించాలి. ఈ కామెడీలో ముఖ్యమైన విషయం ఏమిటంటే... మనల్ని మనం విమర్శించుకోగలిగే స్పోర్టివ్ నెస్ ఉండాలి. ఇండస్ట్రీలోని వారందరూ మా సిరీస్‌ను చాలా సానుకూలంగా తీసుకున్నారు అని ఆర్యన్ ఖాన్ వివరించారు.

## ధనుష్‌తో మళ్లీ రౌడీ బేబీ?




ధనుష్, సాయిపల్లవి జంటగా 2018లో వచ్చిన 'మారి 2' సినిమా తమిళనాట ఘనవిజయాన్ని అందుకున్నది. ముఖ్యంగా ఆ సినిమాలోని 'రౌడీ బేబీ..' సాంగ్ అయితే.. తెలుగులో కూడా మోతమోగిపోయింది. అందులో ధనుష్, సాయిపల్లవి కెమిస్ట్రీ గురించి ప్రత్యేకంగా మాట్లాడుకున్నారు. అయితే.. మళ్లీ ఆ కలయికలో సినిమా రాలేదు. చెన్నై తాజా సమాచారం ప్రకారం మళ్లీ వీరిద్దరూ కలిసి నటించనున్నారు. మారి సెల్వరాజ్ ఈ చిత్రానికి దర్శకుడు. నటనకు ఆస్కారం ఉండే బలమైన పాత్రలను సృష్టించడంలో సిద్ధహస్తుడిగా తమిళ దర్శకుడు మారి సెల్వరాజ్ పేరు పొందారు. ధనుష్, సాయిపల్లవిల కోసం ఆయన ఓ అద్భుతమైన కథను సిద్ధం చేశారట. సాయిపల్లవి, ధనుష్ కూడా కథకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తమిళ మీడియా చెబుతున్నది. నవంబర్ నెలలో ప్రీ ప్రొడక్షన్ పనులు ప్రారంభించి, వచ్చే ఏడాది ప్రారంభంలో షూటింగ్ మొదలుపెట్టాలని మేకర్స్ భావిస్తున్నారట. అగ్ర హీరోల పానిండియా ట్రెండ్ కొనసాగుతున్నది కాబట్టి ఈ సినిమా తెలుగులోనూ విడుదలయ్యే అవకాశాలున్నాయి.



## అందానికి అడ్రస్ కాయేలా..

కెరీర్ బిగినింగ్ లో బాడీ షేమింగ్ కు గురయ్యింది. ఇప్పుడు ఆమె అందానికి సినీ లవర్స్ అంతా నోరెళ్ళబెట్టుకొని చూస్తున్నారు. ఇంతకూ ఆమె ఎవరంటే.. బాలీవుడ్ లో ఎంతో మంది అందాల భామలు తెరపైకి వస్తున్నారు. వారిలో హర్నాజ్ కౌర్ సంధూ ఒకరు. ఇజ్రాయెల్‌లోని ఐలాట్‌లో జరిగిన 70వ విశ్వసుందరి పోటీలలో 21 సంత్సరాల హర్నాజ్ కౌర్ సంధూ విజేతగా నిలిచి అందరి దృష్టిని ఆకర్షించారు. భారత్ తరుపున విశ్వసుందరిగా నిలిచిన మూడో యువతిగా పేరు పొందింది ఈ ముద్దుగుమ్మ. హర్నాజ్ సంధూ 2000 సంవత్సరంలో చండీగఢ్‌లో జన్మించింది. 17 ఏళ్ల వయసులో మోడలింగ్ కెరీర్ ప్రారంభించింది. అదే ఏడాది మిస్ చంఢీగడ్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఆ తర్వాత 2018లో మిస్ మ్యాక్స్ ఎమర్జింగ్ స్టార్ ఇండియా2018 టైటిల్‌ను అందుకుంది. అందాల పోటీల్లో పాల్గొనే సమయంలో ఈ చిన్నది బరువు పెరిగిపోయింది. ఆ సమయంలో ఆమె పై చాలా మంది విమర్శలు చేశారు. బాడీ షేమింగ్ తో పాటు ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నా అని గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. ఎన్నో అవమానాలు, ఇబ్బందులు ఎదుర్కొన్న తర్వాత 2021లో మిస్ యూనివర్స్ గా నిలిచింది. నేను నన్ను నమ్ముకొన్నాను కాబట్టే.. ఈ రోజు సక్సెస్ అయ్యాను అని తెలిపింది. ఇక ఇప్పుడు ఈ అమ్మడు సన్నజాజిలా మారి కనువిందు చేస్తుంది. ఆ తర్వాత ఈ చిన్నది పంజాబీలో పలు సినిమాలు చేసింది. ఇక ఇప్పుడు బాగీ4 సినిమాతో బాలీవుడ్ లోకి అడుగుపెట్టనుంది. ఇక ఈ అమ్మడి లేటెస్ట్ ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి.

## అదరగొట్టిన అందాల అమలాపాల్



అమలా పాల్ ప్రస్తుతం సినిమాల స్పీడ్ తగ్గించింది. ఈ అమ్మడు ఎక్కువగా తమిళం, మలయాళం, తెలుగు సినిమాలతో పాటు కొన్ని హిందీ చిత్రాల్లోనూ నటిస్తుంది. ఈ ముద్దుగుమ్మ 1991 అక్టోబర్ 26న కేరళలోని ఎర్నాకుళంలో మలయాళ క్రైస్తవ కుటుంబంలో జన్మించింది. అమలాపాల్ అసలు పేరు అనఖ. అమలా పాల్ 2009లో మలయాళ చిత్రం నీలతామరతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. తర్వాత తమిళ చిత్రం మైనా (2010) ఆమెకు తమిళనాడు రాష్ట్ర అవార్డును తెచ్చిపెట్టింది. తెలుగులో బెజవాడ (2011)తో ఎంట్రీ ఇచ్చింది అమలాపాల్. ఇద్దరమ్మాయిలతో, నాయక్, వంటి చిత్రాలతో ప్రేక్షకులను అలరించింది. ఈ ముద్దుగుమ్మ రన్ బేబీ రన్ (2012), ఒరు ఇండియన్ ప్రణయకథ (2013) చిత్రాలకు SIIMA అవార్డులు, మిలి (2015)కి ఫిల్మ్‌ఫేర్ క్రిటిక్స్ అవార్డు అందుకుంది. ఇటీవల ది గోట్ లైఫ్ (2024)లో పృథ్వీరాజ్ సుకుమారన్ సరసన నటించి మంచి పేరు తెచ్చుకుంది. ఇక అమల పాల్ 2014లో దర్శకుడు ఏ.ఎల్. విజయ్‌ను వివాహం చేసుకుని, 2017లో విడాకులు తీసుకుంది. 2023 నవంబర్‌లో జగత్ దేశాయ్‌ను వివాహం చేసుకుంది. అమలా పాల్ సోషల్ మీడియాలో చురుకుగా ఉంటూ అభిమానులతో తన వ్యక్తిగత, వృత్తి జీవిత విశేషాలను పంచుకుంటుంది. 2024 అక్టోబర్‌లో తన 33వ పుట్టినరోజును బాలిలో జరుపుకుంది. ఆమె గ్లామర్, బోల్డ్ లుక్‌లతో నెటిజన్లను ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం తల్లిగా, భార్యగా తన జీవితాన్ని ఆస్వాదిస్తూ సినిమాలకు తాత్కాలిక విరామం ఇచ్చింది.

## ప్రధాని మోడీని కలిసిన రామ్ చరణ్ దంపతులు..



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఉపాసన దంపతులు ప్రధాని నరేంద్ర మోడీని కలిశారు. శనివారం (అక్టోబర్ 11) ప్రధాని మోడీని కలిసిన రామ్ చరణ్ దంపతులు చాలా సేపు ఆయనతో భేటీ అయ్యారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను రామ్ చరణ్ స్వయంగా సోషల్ మీడియా ద్వారా షేర్ చేశాడు. దీంతో ఈ ఫొటోలు కాస్త ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారాయి.

కాగా సినిమాల్లో బిజీగా ఉండే రామ్ చరణ్ ఇటీవల ఢిల్లీ వేదికగా ఆర్చరీ ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభించారు. ఈ స్పోర్ట్స్ ఈవెంట్ కు బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్నాడు గ్లోబల్ స్టార్. ఈ క్రమంలోనే మొదటి అర్చరీ లీగ్ విశేషాలను ప్రధాని మోడీకి వివరించాడు రామ్ చరణ్. 'ప్రధాని మోడీని కలిసినందుకు గౌరవంగా ఉంది. ప్రధాని మార్గదర్శకత్వం, క్రీడల మీద ఆయనకు ఉన్న అభిమానం నేడు ఆర్చరీ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు దోహదపడుతుంది' అంటూ ప్రధానితో భేటీ ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేశాడు రామ్ చరణ్. అలాగే ఈ లీగ్ లో పాల్గొన్న వారికి స్పెషల్ విషెస్ తెలిపాడు గ్లోబల్ స్టార్.

కాగా ప్రస్తుతం క్రికెట్, కబడ్డీ, ఫుట్ బాల్.. తదితర క్రీడలన్నింటికీ లీగ్స్ ఉన్నాయి. ఈ క్రమంలోనే ప్రపంచంలోనే తొలిసారిగా అర్చరీ లీగ్ పోటీలు మన దేశంలో నిర్వహించారు. తెలంగాణ, తమిళనాడు, ఝార్ఖండ్, మహారాష్ట్ర, ఢిల్లీ, రాజస్థాన్ జట్లు ఈ లీగ్ లో పోటీపడ్డాయి. ఇక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం పెద్ది సినిమా తో బిజీ బిజీగా ఉంటున్నాడు రామ్ చరణ్.

ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సనా తెరకెక్కిస్తోన్న ఈ విలేజ్ స్పోర్ట్స్ డ్రామాలో జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండగా, ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే చాలాభాగం షూటింగ్ పూర్తి చేసుకున్న పెద్ది సినిమా వచ్చే ఏడాది మార్చి 27న రామ్ చరణ్ పుట్టిన రోజు కానుకగా రిలీజ్ చేయనున్నారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**